క్లుప్తంగా

వైద్యశాలలో మదర్ ఫీడింగ్ సెంటర్ ప్రారంభం



తెనాలిఅర్బన్: వాసవీ క్లబ్, తెనాలిటౌన్ ఇస్కాన్ వారి సంయుక్త సహకారంతో పాత ప్రభుత్వ వైద్యశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన మదర్ ఫీడింగ్ (పిల్లలకు పాలు ఇచ్చు గది)ని సోమవారం వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షురాలు పాలకుర్తి గాయత్రీ ప్రారంభించారు. అనంతరం నిరుపేదలకు నిత్యావసర వస్తువులు, చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బీబీజాన్, గోనుగుంట్ల జయంత్, జె.శ్రీనివాస్, బి.బ్రహ్మప్రసాద్, ఎస్.లక్ష్మీ నరసింహామూర్తి పాల్గొన్నారు.

రాష్ట్ర ఫెన్సింగ్ పోటీలకు నెహ్రూ నికేతన్ విద్యార్థుల ఎంపిక



తెనాలిఅర్బన్: గుంటూరు ఫెన్సింగ్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం పొత్తూరులో జరిగిన జిల్లా స్థాయి ఫెన్సింగ్ పోటీల్లో తెనాలి నెహ్రూనికేతన్ స్కూల్‌కు చెందిన నలుగురు విద్యార్థులు (అండర్–12) విజేతలుగా నిలిచి రాష్ట్ర పోటీలకు ఎంపికైనట్లు స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ దాసరి మురళీకాంత్ తెలిపారు. పోటీలకు ఎంపికైన షేక్ సుఫియానా బాషా, చామర్తి వర్షిత్, గాదెలవర్తి రాజు మధు, కాంద్రు అర్నవ్‌లను సోమవారం పాఠశాల ఆవరణలో అభినందించి సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం



తెనాలిఅర్బన్: కేరళ వసంతలక్ష్మి తృతీయ వర్ధంతిని పురస్కరించుకుని వారి తండ్రి, లయన్స్ క్లబ్ ఆఫ్ తెనాలి స్నేహా సభ్యులు పాదర్తి వెంకటేశ్వరరావు సహకారంతో నాజరుపేటలోని మనఇల్లు వృద్ధాశ్రమంలోని వృద్ధులకు సోమవారం అన్నదానం చేశారు. కార్యక్రమంలో క్లబ్ వ్యవస్థాపకులు కాకరపర్తి సుబ్రమణ్యం, పాదర్తి ఆదిలక్ష్మి, క్లబ్ సభ్యులు కోణిజేటి రమేష్ కృష్ణ, అయినాల మల్లేశ్వరరావు, ఆశ్రమ నిర్వాహకులు చుండూరు భారతి, తదితరులు పాల్గొన్నారు.

లంక భూములకు పట్టాలు ఇవ్వాలి

తాడేపల్లిరూరల్: దుగ్గిరాల మండలం పెదకొండూరు గ్రామంలో అనేక సంవత్సరాలుగా పేదలు సాగుచేసుకుంటున్న లంక భూములకు పట్టాలు ఇవ్వాలని ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బైరగాని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. దుగ్గిరాల తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏపీ కౌలు రైతుసంఘం ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ లంక భూములకు పట్టాలు ఇవ్వకపోవడంతో వారి భూములు, రైతులను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం లేదని, కనీసం ఈ క్రాప్ బుకింగ్ కూడా చేయడం లేదని అన్నారు. అనేకమందికి పాసు పుస్తకాలు కూడా లేవని, దీనివలన పంట రుణాలు, పంట నష్టపరిహారాలు, ఇతర వ్యవసాయ సబ్సిడీలు, రాయితీలు పొందలేకపోతున్నారని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలు సాగుచేసుకుంటున్న లంక, పోరంబోకు, బంజరు ఇతర భూములకు పట్టాలిస్తామని నిర్ణయం చేసిందని, వెంటనే ఆ నిర్ణయాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి మన్నవ నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ లంక భూములు సాగుచేసుకుంటున్న పేదలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, వారి పంటలను ఈ క్రాప్ చేయాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జెట్టి బాలరాజు, కౌలు రైతు సంఘం మండల అధ్యక్షుడు భీమిరెడ్డి అమ్మిరెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యురాలు దాసరి విజయలక్ష్మి, రైతులు మొలబంటి పుట్లమ్మ, బి.సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

రోగులకు పరీక్షలు

గుంటూరు మెడికల్: మానస స్కిజోఫ్రీనియా ఫౌండేషన్ గుంటూరు, ఆంధ్రప్రదేశ్ సైక్రియాట్రి సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం స్థానిక కొత్తపేట ఓల్డ్ క్లబ్ రోడ్డులోని మానస హస్పిటల్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సైక్రియాట్రి సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఐ.వి.ఎల్.నరసింహారావు మాట్లాడుతూ స్కిజోఫ్రీనియా బాధితులతో కుటుంబసభ్యులు ప్రేమతో వ్యవహరించాలని సూ చించారు. క్రమం తప్పకుండా రోగులు మందు లు వాడేలా చూడాలని తెలిపారు. ప్రతినెలా నా లుగో ఆదివారం ఉచితంగా వైద్య పరీక్షలు చేసి, నె లకు సరిపడా మందుల్ని అందిస్తున్నామని తెలిపారు.

చిరస్మరణీయుడు గుర్రం జాషువా

జాషువాకు పెన్షనర్స్ అసోసియేషన్ శ్రద్ధాంజలి



గుర్రం జాషువా విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న సభ్యుల

తెనాలి: స్థానిక రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ హాలులో సోమవారం నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా 52వ వర్ధంతిని నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడు మాచిరాజు రామకృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. పాపయ్య ప్రార్థనతో ఆరంభమైన సమావేశంలో గౌరవాధ్యక్షుడు మాతంగి సత్యసాగర్, ఉపాధ్యక్షుడు సోమయ్యశాస్త్రి, కార్యవర్గ సభ్యుడు నారాయణరావు గుర్రం జాషువా విజ్ఞాన సమితి అధ్యక్షుడు జె.న్యూటన్, ఉపాధ్యాయుడు కనపర్తి బెన్‌హర్‌లు గుర్రం జాషువా జీవిత విశేషాలను, కవితా వైశిష్ట్యాన్ని వివరించారు. జల్లి గంటయ్య, వై.చింపయ్య, బెన్‌హర్‌లు జాషువా పద్యాలను గానం చేశారు. ప్రధాన కార్యదర్శి బొమ్మదేవర వెంకటేశ్వరరావు, కోశాధికారి బెల్లంకొండ హృదయరాజు పర్యవేక్షించారు.

తెనాలి: ప్రముఖ సాహితీవేత్త గుర్రం జాషువా 52వ వర్ధంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. పట్టణానికి చెందిన గుర్రం జాషువా విజ్ఞాన సమితి ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్టాండు దగ్గర్లోని గుర్రం జాషువా విగ్రహానికి పలువురు పుష్పాంజలి ఘటించారు. సమాజ చైతన్యానికి జాషువా తన సాహిత్యంతో అందించిన సేవలను స్మరించుకున్నారు. చిరస్మరణీయులని చెప్పారు. విజ్ఞాన సమితి అధ్యక్షుడు జె.న్యూటన్, కార్యదర్శి పి.రవికుమార్, న్యాయవాది ఇందుపల్లి రాజారామ్, వివిధ రంగాల ప్రముఖులు, విజ్ఞాన సమితి సభ్యులు కొండముది రమేష్, పాల్, వి.రత్నం, గంటయ్య, రాజ్‌గోపాల్, మల్లేశ్వరరావు, రంగిశెట్టి రమేష్, లంకా ప్రసాద్, లక్ష్మణరావు, డాక్టర్ కనపర్తి అబ్రహాం లింకన్, కనపర్తి బెన్‌హర్, కె.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

గుర్రం జాషువా వర్ధంతి



బస్టాండ్ వద్ద జాషువా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బీసీ సంఘ నాయకులు

తెనాలిటౌన్: నవయుగ కవిచక్రవర్తి, కవి కోకిల గుర్రం జాషువా వర్ధంతిని సోమవారం జరిపారు. గంగానమ్మపేటలోని జై భీమ్ ఫెడరేషన్ కార్యాలయంలో జాషువా చిత్రపటానికి ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొఠెవరపు దేవయ్య, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సామాజిక చైతన్య కోసం జాషువా చేసిన రచనలు ఎంతో స్ఫూర్తినిచ్చాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు కొత్తపల్లి రామారావు, శ్యామ్, బాబునాయక్, కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. బస్టాండ్ వద్ద జాషువా విగ్రహానికి బీసీ సంఘ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నవచైతన్య బీసీ సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు మేడిబోయిన గంగాయాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భీష్మ పాములు, పవన్‌కుమార్, కొడాలి సుబ్రమణ్యం, మున్సిపల్ కో–ఆప్షన్‌మెంబర్ బచ్చనబోయిన శ్రీనివాసరావు, పి.దేవకుమార్, దాసరి రవికుమార్,కొరపాటి బుల్లయ్య, యలమంద, తదితరులు పాల్గొన్నారు.

పలువురుకి జాషువా ఆత్మీయ పురస్కారాలు ప్రదానం



పురస్కారాలు అందజేస్తున్న విజ్ఞాన సమితి అధ్యక్షులు న్యూటన్, కార్యదర్శి రవికుమార్

తెనాలిటౌన్: కొత్తపేటలోని పెన్షనర్స్ అసోసియేషన్ హాల్‌లో సోమవారం కవికోకిల గుర్రం జాషువా వర్ధంతి వేడుకలు జరిపారు. గుర్రం జాషువా విజ్ఞాన సమితి అధ్యక్షుడు జుజ్జవరపు న్యూటన్, కార్యదర్శి పినపాటి రవికుమార్‌ల ఆధ్వర్యంలో జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభకు కార్యదర్శి రవికుమార్ అధ్యక్షత వహించారు. సభలో ముఖ్యవక్తగా పాల్గొన్న ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ పాఠ్య పుస్తక అవార్డుగ్రహీత కె.భాస్కరరావు మాట్లాడుతూ జాషువా సాంఘిక విప్లవమూర్తి అని, ఆయన స్ఫూర్తివంతమైన కవిగా, వైతాళికులుగా నేటితరం గుర్తించుకోవాలని తెలిపారు. జాషువా ఆత్మీయ పురస్కారాలను మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ తెనాలి నాగవేణి, ఏఎన్‌యూ అసిస్టెంట్ ప్రొఫెసర్ కనపర్తి అబ్రహాం లింకన్, ఏన్‌జీవో సెక్రటరీ బేతాళ కృష్ణమోహన్, విశ్రాంత ఉపాధ్యాయులు ఎన్‌డీ కాంతారావులకు అందజేశారు. పలువురు వక్తలు జాషువా గురించి మాట్లాడారు. తొలతగా జాషువా పద్యపఠనాన్ని కాకరపర్తి సుబ్రమణ్యం, అయినాల మల్లేశ్వరరావు, పాతూరి సుబ్రమణ్యంలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీపీ ఎస్.సుకుమార్(గుంటూరు), నాటకరంగ కళాకారులు దేవరపల్లి ప్రభుదాసు, మేకతోటి ప్రభాకర్, జల్లి గంటయ్య, మాజీ ఏపీపీ ఇందుపల్లి రాజారాం, రాజు, రత్నం, రమేష్, కనుకుర్తి అశోక్, ఎస్‌టీయు సంఘ నాయకులు కనపర్తి బెనహర్, పలువురు కవులు, కళాకారులు పాల్గొన్నారు.

'మణిపుర' దారుణాలతో గాయపడిన భారతదేశం ఆత్మ

- మూకదాడుల వెనుక లోతైన రాజకీయ కారణాలు
- ప్రముఖ హక్కుల కార్యకర్త, కథారచయిత్రి కత్తి పద్మ



తెనాలి: మణిపురలో జరిగిన దారుణంతో భారతదేశ అత్మ గాయపడిందని విశాఖకు చెందిన కథా రచయిత్రి, ×మహిళా చేతన‡ కత్తి పద్మ అన్నారు. మణిపురలో మూకదాడులు, మహిళల నగ్నపెరేడ్‌పై సిగ్గుపడాల్సింది ప్రజలు కాదు...పాలకులేనని, పార్లమెంటును ఎదుర్కోలేని ప్రధాని సిగ్గుపడాలని స్పష్టంచేశారు. దుర్మార్గ దాడులు చేసిన మూకలపై ఎలాంటి కఠినశిక్షలు తీసుకుంటారు? దేశప్రజలకు ఎలాంటి భరోసానిస్తారని కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు సాక్షిగా వెల్లడించాలని డిమాండ్ చేశారు. తన కథాసంపుటంపై చర్చావేదికలో పాల్గొనేందుకు తెనాలి వచ్చిన కత్తి పద్మ ×సాక్షి‡తో ప్రత్యేకంగా మాట్లాడిన అంశాలు ఆమె మాటల్లోనే...

■ అద్భుతమైన సౌందర్యం కలిగిన ఈశాన్య రాష్ట్రాలను పాలకులే మండుతున్న రావణకాష్టంలా మార్చివేశారు. సాయుధ బలగాల ప్రత్యేక చట్టం కారణంగా అక్కడ చాలా సమస్యలు తలెత్తాయి. ఆర్మీ చేసిన దురాగతాలను 12 మంది స్త్రీలు ×ఆర్మీ రేప్ అజ్‡ అంటూ బ్యానర్ పట్టుకుని సాయుధబలగాల క్యాంప్ ముందు నగ్నంగా ప్రదర్శన చేసిన విషయం గుర్తుండే ఉంటుంది. మణిపుర నైసర్గికంగా కొండ, లోయలుగా ఉంటుంది. కొండలపై ఆదివాసీలైన కుకీ తెగవారు, వీరు దేశ భక్తులు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా అప్పట్లో ఆయుధాలతో పోరాడారు. లోయలోని మైతేయ్‌లు నిజానికి హిందూ వ్యతిరేకులు. ఆగస్టు 15న స్వాతంత్య దినోత్సవం, జనవరి 26న రిపబ్లిక్ దినోత్సవాన్ని మైతేయ్‌లు జరుపుకోరు. భారత జెండాను ఎగురవేయరు. తమ ఏడు వంశాలకు చెందిన జెండాను మాత్రమే ఎగురవేస్తారు.

■ మణిపురలో అశాంతికి 2015లో రాష్ట్ర అసెంబ్లీ తీసుకొచ్చిన మూడు బిల్లులు ప్రధాన కారణం. భూసంస్కరణల బిల్లు, పబ్లిక్ సేఫ్టీ, ఆర్గనైజేషన్స్ అండ్ షాప్స్ బిల్లుల్లో ఆదివాసీల ప్రాధాన్యతలను బాగా తగ్గించేశారు. రాజధాని ఇంఫాల్ ప్రాంతంలో యూనివర్శిటీలకు వెళ్లి, అధ్యాపకులు, స్కాలర్స్, విద్యార్థులుగా ఉన్న కుకీలపై దాడులు చేశారు. నర్సింగ్ కాలేజీకి వెళ్లి, విద్యార్థినులను రోడ్డుపైకి లాగి కొరడాలతో కొట్టారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో పునరుద్ధరించాక వైరల్ అయిన ఒకేఒక వీడియో దేశాన్ని నిర్ఘాంతపరచింది. మూకదాడులకు పాల్పడిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారు? ప్రజలకు ఏం భరోసానిస్తారు అనేది పార్లమెంటులోనే చెప్పాలి. ఇతర పార్టీల నేతలతో కలిసి ప్రధాని మణిపురలో పర్యటించాలి.

30న మిర్చి యార్డు పాలకవర్గం ప్రమాణం


ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి అంబటి రాంబాబు



గుంటూరు మిర్చి యార్డు ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి అంబటి, జిల్లా అధ్యక్షుడు డొక్కా

నగరంపాలెం: మిర్చి యార్డులో పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవ ఏర్పాట్లను సోమవారం సాయంత్రం జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు పరిశీలించారు. సభ నిర్వహణ కోసం విశ్రాంతి భవనం ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంతోపాటు రైతు సమాచార కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం చైర్మన్ కార్యాలయంలో యార్డు ఉన్నతశ్రేణి కార్యదర్శి, కొత్త పాలకవర్గం, ప్రజాప్రతినిధులతో సమావేశమయ్యారు. మంత్రి అంబటి మాట్లాడుతూ 30న పెద్దఎత్తున జరిగే ప్రమాణ స్వీకార మహోత్సవానికి రాష్ట్ర మంత్రులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి, నాగేశ్వరరావు, మేరుగ నాగార్జున, విడదల రజిని, ఇతర ప్రజాప్రతినిధులు హాజరవుతారని చెప్పారు. ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ మాట్లాడుతూ యార్డుని మరింత అభివృద్ధి చేసేందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కొత్త పాలకవర్గాన్ని ఏర్పాటుచేశారని తెలిపారు. ఎమ్మెల్సీ ఏసురత్నం మాట్లాడుతూ యార్డు నుంచి అత్యధిక శాతం మిర్చి విదేశాలకు ఎగుమతి అవుతుందని తెలిపారు. వైఎస్సార్ సీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు డొక్కా మాణిక్యవరప్రసాద్, యార్డు నూతన చైర్మన్ నిమ్మకాయల రాజానారాయణ, డెప్యూటీ మేయర్ బాలవజ్రబాబు, యార్డు ఉన్నత శ్రేణి కార్యదర్శి ఐ.వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

జాతీయస్థాయి కర్రసాము పోటీలకు విద్యార్థుల ఎంపిక



గుంటూరు ఎడ్యుకేషన్: జాతీయస్థాయి కర్రసాము పోటీలకు మాంటిస్సోరి ఇంగ్లిష్ మీడియం స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ కె.వి. సెబాస్టియన్ తెలిపారు. లక్ష్మీపురంలోని పాఠశాలలో సోమవారం జరిగిన విద్యార్థుల అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఏపీ సిలంబమ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం గుంటూరులో జరిగిన రాష్ట్రస్థాయి కర్రసాము పోటీల్లో భాగంగా అండర్–14 బాలికల విభాగంలో వి. హంసిని మీనాక్షి, బాలుర విభాగంలో వి. వైదిక్ సాదిత్య బంగారు పతకాల్ని కై వసం చేసుకున్నారని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో ప్రతిభ చాటాలని ఆయన సూచించారు. పాఠశాల కరస్పాండెంట్ మంజు సెబాస్టియన్ మాట్లాడుతూ కర్రసాము శిక్షణతో శారీరక దృఢత్వంతో పాటు ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని తెలిపారు.

జీజీహెచ్‌లో ఆధార్ రిజిస్ట్రేషన్‌కు ప్రత్యేక కౌంటర్



గుంటూరు మెడికల్: జీజీహెచ్ అవుట్ పేషెంట్ విభాగం(ఓపీ)లో ఆధార్‌కార్డు రిజిస్ట్రేషన్ కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశామని సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్‌కుమార్ తెలిపా రు. ఓపీ విభాగం వద్ద సోమవారం ఆధార్ కార్డు రిజిస్ట్రేషన్ ప్రత్యేక డ్రైవ్‌ను ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవానికీ ప్రభుత్వ పథకాలు చేరువ చేసేందుకు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని చెప్పారు. ముఖ్యంగా వైద్య ఆరోగ్యశాఖలో డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, ఆసరా పథకాలు రోగుల చెంతకు తీసుకెళ్లేందుకు ప్రత్యేక చొరవ చూపిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా వైద్య ఆరోగ్య శా ఖ ప్రత్యేక ముఖ్యకార్యదర్శి ఎం.టి.కృష్ణబాబును ప్రత్యేక నోడల్ ఆఫీసర్‌గా ప్రభుత్వం నియమించినట్లు వెల్లడించారు. జీజీహెచ్‌లో ఆరోగ్యశ్రీ కింద ఆపరేషన్ చేయించుకున్న వారి కి ప్రభుత్వం ఆసరా పథకం ద్వారా ఆర్థిక సా యం అందిస్తోందన్నారు. దాన్ని పొందాలంటే తప్పనిసరిగా ఆధార్ కార్డును రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. దీని ద్వారా రోగుల బ్యాంకు ఖా తాలోకి నేరుగా ప్రభుత్వం అందజేసే ఆర్థిక సా యం జమ అవుతుందని వివరించారు. సివిల్ సర్జన్ ఆర్ఎంఓ డాక్టర్ బత్తుల వెంకటసతీష్‌కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ షమీనా బే గం, అడ్మినిస్ట్రేటర్ ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

అదనంగా ఓపీ రిజిస్ట్రేషన్ కేంద్రాలు

రోగుల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో అవుట్ పేషెంట్ విభాగంలో అదనంగా పది ఓపీ రిజిస్ట్రేషన్ కౌంటర్లను ప్రారంభిస్తున్నామని సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్‌కుమార్ చెప్పారు. సోమవారం ఓపీ వి భాగాన్ని పరిశీలించారు. పేర్లు నమోదు చేసు కు నే కౌంటర్ వద్ద రోగులు అధిక సంఖ్యలో ఉండటం గమనించి తక్షణమే అదనంగా ఓపీ రిజిస్ట్రేషన్ కేంద్రాల్ని ఏర్పాటు చేయాలని సిబ్బందికి ఆదేశాలు చేశారు.

దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్స్‌కు ప్రత్యేక ఓపీ

జీజీహెచ్‌లో దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్స్‌కు త్వరలోనే ప్రత్యేక ఓపీ వైద్య విభాగాన్ని ఏర్పా టు చేయాలని నిర్ణయించామని సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్‌కుమార్ తెలిపారు. ఆయన సోమవారం సూపరింటెండెంట్ కా ర్యాలయంలో దివ్యాంగుల హక్కుల చట్టం పోస్టర్‌ను వైఎస్సార్ సీపీ విభిన్న ప్రతిభావంతుల విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బండెల కిరణ్‌కుమార్‌తో కలసి ఆయన ఆవిష్కరించారు. దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్స్ ఎదుర్కొంటున్న సమస్యల్ని బండెల వివరించారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

తెనాలి: పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ ఉప్పల నారాయణస్వామి సతీమణి మంజులవాణి జన్మదినోత్సవం సందర్భంగా సోమవారం సాయంత్రం సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. రూరల్ మండలం అంగలకుదురులో గల ముక్తి ట్రైబల్ రెసిడెన్స్ స్కూలులో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలను అందజేశారు. హ్యాపీ హాస్పటల్స్ డాక్టర్ పావనీ ప్రియాంక, రెడ్ క్రాస్, తెనాలి చైర్‌పర్సన్ ముమ్మనేని భానుమతి, కొణిజేటి మురళి, కృష్ణకుమార్, ముక్తి స్కూల్ ఫాదర్ జయపాల్, ప్రధానోపాధ్యాయుడు రవీంద్ర, పూజిత, సతీష్, నందు తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రదర్శన

తెనాలి: ఏఐఎస్ఎఫ్, తెనాలి నియోజకవర్గం కమిటీ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ ఈనెల 25న తలపెట్టిన రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బందద్‌కు సంఘీభావంగా ఈ ప్రదర్శన చేశారు. విద్యార్థులు, విద్యాసంస్థల యాజమాన్యం సహకరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పాశం వెంకటేష్, మద్దినేని కిరణ్‌బాబు కోరారు. పల్నాటి నాగరాజు, బిల్లా రాజేష్, కావేటి యశ్వంత్, తలతోటి శ్రీను, వివ, వినయ్, కుప్పం సాయిప్రదీప్ పాల్గొన్నారు.

అధికారులు ఎందుకు హాజరుకావడం లేదు?

తెనాలిటౌన్: మండల పరిషత్ సమావేశానికి వివిధ శాఖల అధికారులు ఎందుకు హాజరు కావడం లేదని కొలకలూరు–2 ఎంపీటీసీ సభ్యులు కాలిశెట్టి ఫణీకుమార్ మండల పరిషత్ సమావేశంలో ప్రశ్నించారు. కొత్తపేటలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల పరిషత్ సాధారణ సర్వ సభ్య సమావేశం జరిగింది. సమావేశానికి ఎంపీపీ చెన్నుబోయిన శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. సమావేశంలో అజెండాలోని అంశాలను ఎంపీడీఓ ఎల్.విజయాలక్ష్మణ్ చదివి వినిపించారు. అనంతరం కొలకలూరు–2 ఎంపీటీసీ సభ్యులు ఫణీకుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యలు తెలియజేయాలంటే ప్రభుత్వశాఖల అధికారులు హాజరు కావడం లేదని, గత సమావేశంలో ప్రశ్నించినప్పటికి స్పందన లేదని, మరొక సమావేశానికి హాజరుకాకపోతే వారిపై చర్యలు తీసుకునేందుకు మండల పరిషత్ సమావేశంలో తీర్మాణం చేస్తామని తెలిపారు. దీనికి ఎంపీపీ శ్రీనివాసరావు మాట్లాడుతూ సమావేశానికి రాని అధికారులకు నోటీసులు జారీ చేయాలని ఎంపీడీఓకు సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆటపాటల ద్వారా విద్యను అందిస్తున్నామని, చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గోపిశెట్టి రమాదేవి, ఎంఈఓ మేకల లక్ష్మీనారాయణ, పీఆర్ఏఈ వెంకటేశ్వరరావు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గ్రంథాలయోద్యమ ప్రముఖులకు ఘన నివాళి



అయ్యంకి, పాతూరి చిత్రపటాలకు నివాళి అర్పిస్తున్న సభ్యులు

తెనాలి: గ్రంథాయల పితామహుడు పద్మశ్రీ అయ్యంకి వెంకటరమణయ్య జయంతి, గ్రంథాలయోద్యమ ప్రముఖుడు కళాప్రపూర్ణ పాతూరి నాగభూషణం వర్ధంతిని సోమవారం స్థానిక నెహ్రూరోడ్డులోని గ్రేడ్1 శాఖాగ్రంథాలయంలో నిర్వహించారు. ఇద్దరి చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించారు. విశ్రాంత గ్రంథపాలకుడు మొవ్వా సుబ్బారావు మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమకాలంలో పాతూరి నాగభూషణం బోటు గ్రంథాలయాలతో పాఠకులకు అమూల్యమైన గ్రంథాలను అందించి, స్వాతంత్రోద్యమ స్ఫూర్తిని కలిగించారని గుర్తుచేశారు. ఆలపాటి కళావతి రవీంద్రపీఠం అధ్యక్షుడు డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు మాట్లాడుతూ స్వరాజ్య ఉద్యమకాలంలో గ్రంథాలయాల నిర్వహణలో ప్రముఖ పాత్రను పోషించి, గ్రామగ్రామాన గ్రంథాలయోద్యమాన్ని విస్తరించి, రామదండు పేరుతో పుస్తక విజ్ఞానాన్ని అందించారని గుర్తుచేశారు. లైబ్రేరియన్ కావూరి రమాదేవి తన ప్రసంగంలో పాతూరి నాగభూషణం గ్రంథాలయ శిక్షణాలయాన్ని, గ్రంథాలయ సర్వస్వం మాసపత్రికను, బోటు గ్రంథాలయాన్ని, సర్వోత్తమ గ్రంథాలయాన్ని నడపడంలో వారికి వారే సాటిగా పనిచేశారని చెప్పారు. పాఠకులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బాబూ జగ్జీవన్‌రామ్ బయోపిక్

'బాబూజీ'లో సన్నివేశం చిత్రీకరణ



జగ్జీవన్‌రామ్, లాల్‌బహదూర్ శాస్త్రి పాత్రధారులకు సన్నివేశాన్ని వివరిస్తున్న దర్శకుడు

తెనాలి: భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ బయోపిక్ ×బాబూజీ‡ సినిమా రెండో షెడ్యూలులో భాగంగా సోమవారం చెంచుపేట ఆలపాటినగర్‌లోని రత్న ఫార్చ్యూన్ కల్యాణ మండపం ప్రాంగణంలో షూటింగ్ నిర్వహించారు. భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ కేబినెట్‌లో లాల్‌బహదూర్ శాస్త్రి రైల్వేమంత్రిగా, బాబూ జగ్జీవన్‌రామ్ కార్మికశాఖ మంత్రిగా పనిచేసిన సమయంలో జరిగిన ఒక సన్నివేశాన్ని దర్శకుడు దిలీప్‌రాజా చిత్రీకరించారు. తమిళనాడులోని అరియలూర్ వద్ద జరిగిన ఘోర రైలు ప్రమాదానికి, సంబంధిత శాఖ మంత్రిగా ఉన్న లాల్ బహదూర్‌శాస్త్రి నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయగా, ప్రధాని నెహ్రూ రైల్వేశాఖను జగ్జీవన్‌రామ్‌కు కేటాయిస్తారు. ఈ సందర్భంగా లాల్‌బహదూర్ శాస్త్రి, జగ్జీవన్‌రామ్ మధ్య సంభాషణలను ఈరోజు చిత్రీకరించినట్టు దిలీప్‌రాజా సాయంత్రం విలేకరుల సమావేశంలో చెప్పారు. ×బాబూజీ‡ సినిమాలో జగ్జీవన్‌రామ్ పాత్రలో మిలటరీ ప్సాద్, లాల్‌బహదూర్ శాస్త్రిగా ఉత్తరప్రదేశ్‌కు చెందిన అమీర్‌ఛౌదరి, మదన్‌మోహన్ మాలవ్యగా విశ్రాంత డీఐజీ బాలస్వామి నటిస్తున్నట్టు చెప్పారు. ఇదే సినిమాలో సుభాష్ చంద్రబోస్, గాంధీ, నెహ్రూ, ఇందిరాగాంధీ, వల్లభాయ్ పటేల్, బాబూ రాజేంద్రప్రసాద్, భగత్‌సింగ్ పాత్రలు ఉన్న నేపథ్యంలో తగిన నటీనటులతోనే చిత్రీకరణ చేస్తున్నామని తెలిపారు. 2024 జనవరిలో విడుదల చేస్తామన్నారు. విజయ్‌చంద్ర బోనెల నిర్మాత కాగా, కథ, మాటలు, పాటలు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: దిలీప్‌రాజా.

చక్కని ప్రభుత్వ పాఠశాలల హెచ్‌ఎంలకు సత్కారం



సత్కారం అందుకున్న వజ్రాల రామలింగాచారి, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు

- ఒక్కో స్కూలుకు రూ.5 వేల లైబ్రరీ పుస్తకాల బహూకరణ
- మహాత్మా సేవా శాంతి ఆశ్రమానికి రూ.25 వేలు విరాళం
- వేజళ్ల వెంకట సుబ్బారావు ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలు

తెనాలి: గతించిన పెద్దల సంస్మరణార్థం వారి ఆశయాల మేరకు సేవా కార్యక్రమాలను నిర్వహించే కుటుంబ సభ్యులు ధన్యులని, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వేజళ్ల ఉమామహేశ్వర్ ఆ కోవలోకి వస్తారని పలువురు వక్తలు ప్రశంసించారు. పట్టణ గాంధీనగర్‌లోని భాష్యం స్కూల్ రోడ్డులో సోమవారం సాయంత్రం వేజళ్ల వెంకట సుబ్బారావు 9వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. వేజళ్ల వెంకట సుబ్బారావు మెమోరియల్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలను చేపట్టారు. చెన్నైలోని గురునానక్ ఐఐటీ కాలేజీ ప్రొఫెసర్ కేజీ సంజీవబాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. శ్రీమహాత్మా సేవాశాంతి ఆశ్రమం వ్యవస్థాపకుడు వజ్రాల రామలింగాచారిని విశిష్ట అతిథిగా సత్కరించారు. ఆశ్రమ నిర్వహణకు రూ.25 వేల విరాళాన్ని అందజేశారు. పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చక్కగా నిర్వహిస్తున్న అయిదు పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఇదే వేదికపై సత్కరించి, ఒక్కో పాఠశాలకు రూ.5 వేల విలువైన లైబ్రరీ పుస్తకాలను అందజేశారు. ఇందిరా నగర్ స్కూల్ హెచ్‌ఎం పి.సౌజన్య, పినపాడు పాఠశాల హెచ్‌ఎం డి.మల్లిక, సాలిపేట స్కూలు హెచ్‌ఎం కె.భాగ్యలక్ష్మి, రజకపేట స్కూలు హెచ్‌ఎం కె.పద్మావతి, చినరావూరు స్కూలు హెచ్‌ఎం టి.రాంబాబు ఈ సత్కారాన్ని అందుకున్నారు. బీసీ కాలనీలోని వేజళ్ల వెంకట సుబ్బారావు మున్సిపల్ ప్రాథమిక పాఠశాలకు విద్యాసామగ్రిని పంపిణీ చేశారు. పశుసంవర్ధకశాఖలో పనిచేసిన తన తండ్రి వెంకట సుబ్బారావు విద్యపై ఆపేక్షతో ఉండేవారని ఉమామహేశ్వర్ గుర్తుచేసుకున్నారు. తాను పనిచేసిన పాఠశాలల్లో సౌకర్యాల కల్పనకు విరాళం అందించేవారని చెప్పారు. ఆయన స్మారకార్థం బీసీ కాలనీలో మున్సిపల్ ప్రాథమిక పాఠశాలను నిర్మించి ఇచ్చినట్టు చెప్పారు. ఆయన ఆదర్శాలకు అనుగుణంగా చక్కగా పనిచేస్తున్న ప్రభుత్వ పాఠశాలల హెచ్‌ఎంలను సత్కరించి, లైబ్రరీ పుస్తకాలను అందించినట్టు వివరించారు. ధార్మిక చింతన, పెద్దలపై గౌరవభాగం, సేవానిరతిని నేటి యువతరానికి అలవరచేందుకు ఇలాంటి కార్యక్రమాలు స్ఫూర్తినిస్తాయని వజ్రాల రామలింగాచారి అభిప్రాయపడ్డారు. కూచిపూడి పాఠశాల హెచ్‌ఎం వెంకటేశ్వరరావు, రావి సుబ్బారావు, శ్రీదేవి పాల్గొన్నారు. ఉమామహేశ్వర్, ఝాన్సీలక్ష్మి, నవ్య పర్యవేక్షించారు.

దాడి ఘటనపై కేసు

తెనాలిరూరల్: దాడి ఘటనపై కేసు నమోదైంది. పోలీసుల కథనం మేరకు పట్టణానికి చెందిన యువకుడు ఏసుదాసుపై ఇటీవల కొందరు యువకులు దాడి చేశారు. దాడి చేసిన సమయంలో చొప్పవరపు వెంకటేష్ అక్కడే ఉన్నాడు. ఇది మనసులో పెట్టుకున్న ఏసుదాసు తన మిత్రులు భరత్, నానలతో కలిసి వెంకటేష్‌పై సోమవారం దాడి చేసి గాయపర్చాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు వన్‌టౌన్ ఎస్ఐ ఎం. ఉమామహేశ్వరరావు తెలిపారు.